# జ్ఞానేంద్రియాలు

1. మానవుడి శాస్త్రీయ నామం?

జ. హోమో సెపియన్స్

2. మానవుని జ్ఞానేంద్రియాలు?

జ. చర్మం, కన్ను, ముక్కు, నాలుక, చెవి

3. ప్రేరణలకు సరైన ప్రతిస్పందనలు చూపే అవయవాలు?

జ. జ్ఞానేంద్రియాలు

4. జ్ఞానేంద్రియాలు పంపిన వార్తలను విశ్లేషించేది?

జ. మెదడు

5. జ్ఞానేంద్రియాలు సమాచారాన్ని మెదడుకు ఏ రూపంలో పంపుతాయి?

జ. విద్యుత్త తరంగాల రూపంలో

6. సమాచారాన్ని గ్రహించే కణాలు?

జ. గ్రాహక కణాలు

7. వాతావరణంలోని అభీష్ట పరిమాణంలో జరిగే పరిమాణాత్మక, గుణాత్మక మార్పులనేమంటారు?

జ. క్షోభ్యత

## కన్ను

9. రెండు కళ్లతో ఒకే వస్తువును చూడటాన్ని ఏమంటారు?

జ. బైనాక్యులర్ విజన్

10. కంటి నిర్మాణం, దాని విధులను తెలిపే శాస్త్రాన్ని ఏమంటారు?

జ. ఆప్తాల్మాలజి

11. అశ్రు గ్రంధులు స్రవించే ద్రవం?

జ. అశ్రువులు లేదా కన్నీరు

12. కంటిలో ఉండే బయటి పొరను ఏమంటారు?

జ. దృఢ స్తరం

13. కంటిలో దృఢంగా ఉండి తంతు రూపంలో ఉండే బయటి పొర?

జ. దృఢ స్తరం

14. కంటిలో ఉండే రెండో పొరను ఏమంటారు?

జ. రక్త పటలం

15. కంటిలోని ఏ పొర అనేక రక్తనాళాలతో ఇమిడి ఉంటుంది?

జ. రక్త పటలం

16. కంటిలో ఉండే లోపలి పొరను ఏమంటారు?

జ. నేత్ర పటలం

17. కంటిలోని ఏ పొర కాంతి శక్తిని నాడీ ప్రచోదనాలుగా మార్చుతుంది?

జ. నేత్ర పటలం

18. కంటిలోని ఏపొర జ్ఞాన భాగంగా పనిచేస్తుంది?

జ. నేత్ర పటలం

19. దృఢ స్తరం కంటి ముందు భాగంలో ఏర్పరచే భాగం?

జ. శుక్ల పటలం

20. శుక్ల పటలాన్ని కప్పుతూ ఉండే పొర?

జ. కంటి పొర

21. కంటి పొరను తడిగా ఉంచే స్రావం?

జ. అశ్రు స్రావం

22. శుక్ల పటలం కింద ఉండే ముఖ్యమైన భాగం?

జ. కనుపాప

23. శుక్ల పటలం కింద ఉండే గుండ్రటి పొరలాంటి నిర్మాణం?

జ. కనుపాప

24. కనుపాప మధ్యలో గుండ్రంగా ఉండే రంధ్రాన్ని ఏమంటారు?

జ. తారక

25. కనుపాప వెనుకగా పారదర్శకంగా ఉండి కాంతి కిరణాలను నేత్ర పటలంపై కేంద్రీకరించే కటకం?

జ. స్ఫటిక కటకం

26. కంటి రంగు దేనిని బట్టి నిర్ణయిస్తారు?

జ. కనుపాప

27. కనుపాపలో ఉండే వర్ణక పదార్థం కలుగజేసే రంగులు?

జ. నలుపు, బూడిదరంగు, పసుపు, నీలం

28. స్ఫటిక కటకాన్ని దాని స్థానంలో ఉంచడానికి ఉపయోగపడే కండరాలు?

జ. శైలికామయ కండరాలు

29. ఏ కండరాల కదలిక వల్ల స్ఫటిక కటకం పరిమాణం పెరుగుతుంది?

జ. శైలికామయ కండరాలు

30. కంటికి ముందు ఉండే చిన్న గదిని ఏమంటారు?

జ. నేత్రోదర కక్ష

31. నేత్రోదర కక్షలో ఉండే జెల్లి లాంటి పదార్థాన్ని ఏమంటారు?

జ. నేత్రోదయం

32. కంటిలో కాంతిని కేంద్రీకృతం చేసే నిర్మాణాలు?

జ. శుక్ల పటలం, నేత్రోదయం

33. కంటి లోపలి గదిని ఏమంటారు?

జ. కాచవత్ కక్ష్య

34. కాచవత్ కక్ష్యలో ఉండే జెల్లీలాంటి పదార్థాన్ని ఏమంటారు?

జ. తర్పకం

35. కంటిలోని జ్ఞాన భాగం?

జ. నేత్రపటలం

36. నేత్ర పటలంలో ఉండే కణాలు?

జ. దండాలు, కోనులు

37. నేత్ర పటలంలో ఉండే దండాలు, కోనుల నిష్పత్తి?

జ. 15 : 1

38. దండాలలో ఉండే ఎర్రటి వర్ణక పదార్థాన్ని ఏమంటారు?

జ. రొడాప్సిన్ లేదా విజువల్ పర్పుల్

39. రొడాప్సిన్ ఎర్పడడానికి అవసరమైన విటమిన్?

జ. విటమిన్-ఎ

40. తారకకు ఎదురుగా ఉండే నేత్ర పటల భాగంలో ఎక్కువ సంఖ్యలో ఉండే కణాలు?

జ. కోను కణాలు

41. అతి తక్కువ కాంతిని గ్రహించే కణాలు?

జ. దండాలు

42. వేరు వేరు రంగులను గుర్తించలేని కణాలు?

జ. దండాలు

43. తారకకు ఎదురుగా ఉండే నేత్రపటల భాగంలో కోను కణాలు ఎక్కువగా ఉండే భాగం?

జ. ఎల్లోస్పాట్ లేదా ఫోవియా

44. కాంతి కిరణాలు కంటిలోని ఏ నిర్మాణాల ద్వారా చొచ్చుకుపోతాయి?

జ. శుక్లపటలం, తారక ద్వారా

45. కంటి నుంచి వార్తలను మెదడుకు చేరవేసే నాడి?

జ. దృక్ నాడి

46. నేత్రస్తరం, దృక్‌నాడిని కలిపే చోటును ఏమంటారు?

జ. అంధచుక్క

47. నేత్ర పటంలోని ఏ భాగంలో ప్రతిబింబం ఏర్పడదు?

జ. అంధచుక్క

48. నేత్ర పటలానికి ముందుగా ప్రతిబింబం ఏర్పడితే దానినేమంటారు?

జ. మయోపియా లేక హ్రస్వదృష్టి

49. ప్రతిబింబం నేత్ర పటలానికి వెనుకగా ఏర్పడితే దానినేమంటారు?

జ. దీర్ఘదృష్టి

50. కంటిలో ఉండే గ్రంధులు?

జ. లాక్రిమల్ లేదా అశ్రు గ్రంధులు

51. కనుపాప, తారకల పనిని దేనితో పోలుస్తారు?

జ. కెమెరాలోని డయాఫ్రంతో

52. ఫోవియాలో ఎక్కువ సంఖ్యలో ఉండే కణాలు?

జ. కోనులు

## చెవి

53. శ్రవణేంద్రియంగా పనిచేస్తూ శరీర సమతాస్థితిని కాపాడే అవయవం?

జ. చెవి

54. బయటకు కనిపించే చెవి భాగాన్ని ఏమంటారు?

జ. వెలుపలి చెవి లేదా చెవి డొప్ప

55. చెవిడొప్ప ఏ పదార్థంతో నిర్మితమైంది?

జ. మృదులాస్థి

56. వెలుపలి చెవిని, లోపలి చెవితో కలిపే నిర్మాణం?

జ. బాహ్యశ్రవణ కుహరం

57. బాహ్యశ్రవణ కుహరం చివర ఉండే త్వచం?

జ. కర్ణభేరి

58. మధ్య చెవిలో ఉండే ఎముకలెన్ని? అవి ఏవి?

జ. 3. అవి కూటకం, దాగలి, కర్ణాంతరాస్థి

SAKSHI

59. ఆకారాన్ని బట్టి మధ్య చెవిలోని ఎముకలనేమంటారు?

జ. సుత్తి, పట్టెడ, అంకవన్నె

60. కర్ణభేరి ఏ ఎముకతో కలిసి ఉంటుంది?

జ. కూటకంతో

61. దాగిలి మధ్య చెవిలోని ఏ ఎముకతో కలిసి ఉంటుంది?

జ. కర్ణాంతరాస్థి

62. మధ్య చెవి కుహరం నోటి కుహరంతో ఏ నాళంద్వారా కలిసి ఉంటుంది?

జ. యూస్టాషియన్

63. కర్ణభేరి ఇరువైపులా సమాన పీడనం కలిగించేందుకు ఉపయోగపడేది?

జ. యుస్టాషియన్ నాళం

64. లోపలి చెవిలో ఎన్ని కుహరాలు ఉంటాయి?

జ. రెండు

65. లోపలి చెవిలోని బయటి కుహరం పేరు?

జ. అస్థి గహనం

66. లోపలి చెవిలోని లోపలి కుహరాన్ని ఏమంటారు?

జ. త్వచా గహనం

67. అస్థి గహనం ఏ ద్రవంతో నిండి ఉంటుంది?

జ. పరిలసిక ద్రవం

68. త్వచ గహనం ఏ ద్రవంతో నిండి ఉంటుంది?

జ. అంతరలసిక ద్రవం

69. త్వచా గహనంలో ఎన్ని భాగాలు ఉన్నాయి? అవి ఏవి?

జ. పేటిక, అర్ధవర్తుల కుల్యలు, కర్ణావర్తం

70. త్వచా గహనంలోని ఏయే భాగాలు శరీర సమతా స్థితిని కాపాడతాయి?

జ. పేటిక, అర్ధవర్తుల కుల్యలు

71. త్వచా గహనంలోని ఏ భాగం వినడంలో పాత్ర వహిస్తుంది?

జ. కర్ణావర్తం

72. త్వచా గహనంలోని కర్ణావర్తం దేనిచేత నిడివిగా రెండుగా విభజించి ఉంటుంది?

జ. బేసిలార్ త్వచం

73. కర్ణావర్తంలోని పై గది ముఖభాగాన్ని ఏమంటారు?

జ. అండాకార కిటికి

74. కింది గది నోటి భాగాన్ని ఏమంటారు?

జ. గుండ్రటి కిటికి

75. శబ్ద తరంగాలను గ్రహించే గ్రాహకాలు దేనిలో ఉంటాయి?

జ. త్వచా గహనం

76. కొన్ని పెద్ద చప్పుళ్లు కపాలంలోని ఎముకల ద్వారా లోపలి చెవిని చేరడాన్ని ఏమంటారు?

జ. బోని కండక్షన్

77. అర్ధ వర్తుల కుల్యాలు ఏ ద్రవంతో నిండి ఉంటాయి?

జ. అంతరలసిక ద్రవం

78. లోపలి చెవిలో ఉండే అర్ధవర్తుల కుల్యాల సంఖ్య?

జ. 3

79. శరీర సమతాస్థితిని కాపాడే నిర్మాణాలు?

జ. అర్ధవర్తుల కుల్యాలు

## ముక్కు

80. రుచి, వాసనను గ్రహించే గ్రాహకాలను ఏమంటారు?

జ. రసాయన గ్రాహకాలు

81. ముక్కులోని శ్లేష్మస్తరం ఉపయోగం?

జ. శ్లేష్మం స్రవించుట

82. ముక్కు కుహరం పై భాగాన్ని ఏమంటారు?

జ. నాశికా కుహరం

83. ముక్కు కుహరం కింది భాగాన్ని ఏమంటారు?

జ. అళిందం

84. శ్లేష్మస్తరంలో ఉండే రసాయనిక గ్రాహకాలను ఏమంటారు?

జ. ఘ్రాణగ్రాహకాలు

85. ప్రతి గ్రాహక కణం ఆధార భాగం నుంచి బయలుదేరే నిర్మాణం?

జ. నాడీ పోగు

86. నాడి పోగులన్నీ కలిసి దేనిని ఏర్పరుస్తాయి?

జ. ఘ్రాణ నాడిని

87. పదార్థాల వాసన ముక్కు నుంచి మెదడుకు ఎలా చేరుతుంది?

జ. ఘ్రాణ నాడి ద్వారా

## నాలుక

88. జిహ్వాగ్రాహకాలు నాలుక అంతా వ్యాపించి ఏ భాగాల్లో ఉంటాయి?

జ. రుచి కళికల్లో

89. రుచి కళికల్లో ఉండే కుహరానికి ఉండే రంధ్రాన్ని ఏమంటారు?

జ. జిహ్వా రంధ్రం

90. నోటిలో ఉప్పు, చక్కెర లాంటివి దేనిలో కరుగుతాయి?

జ. లాలాజలంలో

91. నాలుక ముందు భాగంలో ఏ గ్రాహకలు ఉంటాయి?

జ. తీపి, ఉప్పు

92. పులుపు రుచిని గ్రహించే గ్రాహకాలు నాలుకపై ఎక్కడ ఉంటాయి?

జ. నాలుక అంచుల్లో

93. చేదు గ్రాహకాలు నాలుకపై ఎక్కడ ఉంటాయి?

జ. నాలుక వెనుక భాగం మీద

94. జిహ్వ గ్రాహకాలుండని జంతువు?

జ. చేప

## చర్మం

95. మానవుడి శరీరంలో అతిపెద్ద అవయవం?

జ. చర్మం

96. చర్మం గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని ఏమంటారు?

జ. డెర్మటాలజీ

97. యుక్తవయసులో శరీరాన్ని కప్పి ఉంచే చర్మం ఉపరితల వైశాల్యం?

జ. ఒకటిన్నర చదరపు కిలోమీటరు

98. కంటి రెప్పల్లో చర్మం మందం?

జ. 1/2 మిల్లీ మీటరు

99. అరికాళ్లలో చర్మం మందం?

జ. 1/2 సెం.మీ

100. చర్మంపై ఉన్న బాహ్యాపొరను ఏమంటారు?

జ. బాహ్య చర్మం

101. చర్మంలోని అంతర పొరను ఏమంటారు?

జ. అంతశ్చర్మం

102. బాహ్యాచర్మం పై ఉండే పొర ఏ కణాలతో ఏర్పడింది?

జ. నిర్జీవ కణాలు

103. చర్మంలో ఉండే ప్రొటీన్?

జ. కెరోటిన్

104. కెరోటిన్ ప్రొటీన్ శరీరంలో ఎక్కడ ఉంటుంది?

జ. గోళ్లు, కొమ్ములు, రోమాలు

105. మానవుల్లో వర్ణానికి కారణం?

జ. మెలనిన్ అనే వర్ణకం

106. మెలనిన్ వర్ణకం లోపించిన మానవులనేమంటారు?

జ. ఆల్బినో

107. సూర్యరశ్మి వల్ల మెలనిన్ ఉత్పత్తి ఎక్కువై, చర్మం గాఢమైన రంగును పొందడాన్నేమంటారు?

జ. టానింగ్

108. అతినీల లోహిత కిరణ దుష్ఫలితాల నుంచి చర్మాన్ని రక్షించే వర్ణకం?

జ. మెలనిన్

109. అంతశ్చర్మంలో ఉండి రోమాలను ఏర్పరిచే నిర్మాణాలు?

జ. రోమ పుటికలు

110. చర్మం తేమగా ఉండటానికి కారణమైన గ్రంథులు?

జ. తైల, స్వేద గ్రంథులు

111. తైలాన్ని స్రవించే గ్రంథులు?

జ. తైలగ్రంథులు

112. మానవుడి వేళ్లపై ముద్రలు ఏర్పడడానికి కారణం?

జ. అంతశ్చర్మంలోని ఎత్తుపల్లాల వల్ల

113. చర్మంలో ఉండే గ్రాహకాలను ఏమంటారు?

జ. చర్మ గ్రాహకాలు

114. చర్మంలో స్పర్శను గ్రహించే గ్రాహకాలను ఏమంటారు?

జ. స్పర్శ గ్రాహకాలు

115. చర్మంలో పీడనానికి సంబంధించిన గ్రాహకాలనేమంటారు?

జ. పాసినియన్ గ్రాహకాలు

116. బాధకు స్పందించే గ్రాహకాలను ఏమంటారు?

జ. నాసిసెప్టారులు

117. $35^0$ ల కంటే ఎక్కువ ఉష్ణోగ్రత ఉన్నప్పుడు చర్మంలోని ఉష్ణగ్రాహకాలుగా పనిచేసేవి?

జ. శీతల గ్రాహకాలు

118. స్పర్శ గ్రాహకాలు ఏ భాగంలో ఎక్కువగా ఉంటాయి?

జ. వేళ్ల కొనలు, పెదవులపై

119. చర్మంలోని నాడీ అంత్యాలు ఏ గ్రాహకాలుగా పనిచేస్తాయి?

జ. స్పర్శగ్రాహకాలు, ఉష్ణగ్రాహకాలు

SAKSHI